క్లుప్తంగా

నేడు మంత్రి హరీశ్‌రావు రాక



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఝరాసంగం(జహీరాబాద్): రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు మండల పరిధిలోని ఎల్గోయి గ్రామానికి రానున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన 33–11కేవీ సబ్‌స్టేషన్‌ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మంత్రి రానున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, సర్పంచ్ ఓంప్రకాశ్‌పాటిల్, నాయకులు మిథున్‌రాజ్, ఇజ్రాయిల్ బాబి, హఫీజ్, ఎజాజ్‌బాబా, సత్యం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాములుకు సన్మానం



రాములును సన్మానిస్తున్న ఎమ్మెల్యే

జహీరాబాద్ టౌన్: ఎంఆర్‌ఎఫ్ పరిశ్రమల్లో ఇటీవల నిర్వహించిన కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎంజీ రాములును బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మైనోద్దీన్, కోహీర్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు రామకృష్ణ, ఇజ్రాయిల్ బాబి, మిథున్‌రాజ్, సత్యం, బండి మోహన్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న సభ్యులు

జహీరాబాద్: మాజీ కౌన్సిలర్ కౌలాస్ విద్యావతి ప్రథమ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు, లింగాయత్ సమాజ్ సభ్యులు విద్యావతి చిత్రపటానికి నివాళులర్పించారు. కౌన్సిలర్‌గా, కమలానెహ్రూ మహిళా మండలి అధ్యక్షురాలిగా మహిళలకు ఎన్నో సేవలందించారని వారు గుర్తు చేశారు. రెండు దశాబ్దాల పాటు సామాజిక సేవలందించి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.

సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

మునిపల్లి(అందోల్): గొల్లకుర్మలకు ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేస్తున్న రెండో విడత గొర్రెలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షులు తాటిపల్లి పెద్దగొల్ల మల్లేశం గొల్లకుర్మలకు సూచించారు. బుధవారం ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ మీనాక్షి, ఎంపీడీఓ అంజలిదేవి, పశువుల డాక్టర్ సంతోష్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకులో డిపాజిట్ చేసిన డబ్బుల రశీదును తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గొల్లకుర్మలు పాల్గొన్నారు.

కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న కార్మికులు

రామచంద్రాపురం (పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో నివసించే కొంతమంది కార్మికులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బెల్ కార్మిక సంఘం, బీఎంఎస్ ఆధ్వర్యంలో బెల్ టౌన్‌షిప్ పరిపాలన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

మునిపల్లి(అందోల్): సుప్రజా ఇంఫ్రాస్ట్రక్చర్ యజమాని ప్రవీణ్‌కుమార్ తన వంతు సహాయంగా అంబేద్కర్ విగ్రహానికి రూ.లక్ష, బసవేశ్వర విగ్రహానికి లక్షా ఆరవై వేలను విరాళంగా చెక్కును సంఘం నాయకులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కంకోల్ బసవేశ్వర, అంబేద్కర్ సంఘాల నాయకులు మాజీ జడ్పీటీసీ శ్రీశైలం, మాజీ సర్పంచ్ రాములు, బస్వరాజ్, నర్సింలు పాల్గొన్నారు.

అక్కమహాదేవి జయంతిని ఘనంగా నిర్వహించాలి

జహీరాబాద్ టౌన్: వీరవిరాగిణి, కన్నడ భాష సాహిత్యాకాశంలో దేదిప్యమానంగా వెలుగొందిన అక్కమహాదేవి జయంతిని ఘనంగా నిర్వహించాలని అక్కన బళగ లింగాయత్ సమాజ్ నాయకులు అన్నారు. ఈ నెల 5న అక్కమహాదేవి జయంతి పురస్కరించుకుని పట్టణంలోని అనుభవ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు నామకరణోత్సవం, సాయంత్రం 4 గంటలకు అక్కమహాదేవి భావచిత్ర శోభయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: అభివృద్ధిలో అమీన్‌పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు పీజేఆర్ కాలనీలో రూ.50లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్లు, ది క్రీక్స్ ప్లానెట్ స్కూల్ సీనియర్ సీడ్స్ సంస్థ సౌజన్యంతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కు, మైదానాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రులు సహాయంతో నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీలకు అధిక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో రక్షిత మంచినీరు అందించేందుకు నిర్మిస్తున్న మూడు రిజర్వాయర్ల పనులు తుదిదశకు చేరుకున్నయని తెలిపారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్‌చైర్మన్ నరసింహాగౌడ్, స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆయావార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



గుంతలు తవ్వుతున్న కూలీలు

నారాయణఖేడ్: పట్టణంలో రూ.50కోట్ల సెంట్రల్ రోడ్‌ఫండ్ నిధులతో రహదారి అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. పనుల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌చౌక్, బసవేశ్వర చౌక్, శివాజీచౌక్ మీదుగా మనూరు, రాజీవ్‌చౌక్ నుంచి మంగల్‌పేట్ రోడ్డుకు ఇరుపక్కలా రోడ్డువిస్తరణ, రోడ్డు మధ్యలో డివైడర్, ఫుట్‌పాత్ తదితర పనులు చేపట్టనున్నారు. నెలక్రితం మంగల్‌పేట్ చివరినుంచి బస్టాండ్ వరకు రోడ్డు మధ్య నుంచి 30ఫీట్ల అడుగుల మేర విస్తరణకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హామీఇచ్చారు. చేపల మార్కెట్ నుంచి మంగల్‌పేట్ బస్టాండ్ మార్గంలో రోడ్డు మధ్య డివైడర్ ఏర్పాటుకు కంప్రెషర్‌తో గుంతలు తీసే పనులు ప్రారంభించారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న సీఐ

నారాయణఖేడ్: పట్టణ పరిధిలోని మంగల్‌పేట్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ రామకృష్ణారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ కార్గో సేవల ద్వారా ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకున్న బీబీపేటకు చెందిన రవీందర్, మంగల్‌పేట్‌కు చెందిన గోపీ జైస్వాల్‌లకు భద్రాచలం సీతారాముల తలంబ్రాలను సీఐ అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం మల్లేశయ్య, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, ఆస్పత్రి మేనేజర్ దశరథ్, ఏతం అనుపమ్ పాల్గొన్నారు. బుక్ చేసుకున్న మిగతావారికి త్వరలోనే తలంబ్రాలను అందజేస్తామని పాండు తెలిపారు.

శాంతినగర్‌లో నగర సంకీర్తన

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని శాంతినగర్‌లో ఆదివారం నగర సంకీర్తన నిర్వహించగా భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. తెల్లవారుజామునే హనుమాన్ మందిరానికి చేరుకున్న భక్తులు భజనలు, కీర్తనలను ఆలపిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా సునీతారెడ్డి జన్మదిన వేడుకలు



జిన్నారం: సునీతారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితారెడ్డి జన్మదిన వేడుకలను జిన్నారం సర్పంచ్ లావణ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సునితారెడ్డికి గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సునితారెడ్డిని సన్మానించారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి



రాస్తారోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు

హత్నూర (సంగారెడ్డి): పదో తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించకుండా లీకేజీలకు కారణమవుతున్న ప్రభుత్వం బాధ్యత వహించి విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు విద్యార్థి విభాగం మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దౌల్తాబాద్ తెలంగాణతల్లి చౌరస్తాలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ విద్యార్థులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం



జోగిపేట: అరెస్టయిన నాయకులు



నారాయణఖేడ్: పోలీసుస్టేషన్‌లో నాయకులు



సంగారెడ్డి: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పటాన్‌చెరు టౌన్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూడటం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజుయాదవ్, అంగడి బాలరాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

ర్యాలీ

జిన్నారం(పటాన్‌చెరు): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ జిన్నారంలో ఆ పార్టీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బొల్లారంలో బీజేపీ నాయకులు ఆనంద్‌కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఆందోళన చేస్తుండటంతో పోలీసులు అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

న్యాల్‌కల్(జహీరాబాద్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బుధవారం ఆ పార్టీ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నాయకులు ఏక్‌నాథ్ పాటిల్, మల్లేశ్, ఈరన్న ఉన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కోహీర్(జహీరాబాద్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు మండలంలోని దిగ్వాల్ గ్రామంలో జాతీయ రహదారిపై ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వైద్యనాథ్, మండల ప్రధాన కార్యదర్శి రామరాజు, ఉపాధ్యక్షులు నర్సింగ్ పవార్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాము ముదిరాజ్ పాల్గొన్నారు.

జోగిపేటలో బీజేపీ నాయకుల అరెస్టు

జోగిపేట(అందోల్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌ను నిరసిస్తూ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం నిర్వహించకుండా ఆ పార్టీ నాయకులను జోగిపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జిల్లా నాయకులు ప్రభాకర్‌గౌడ్, ప్రభాత్, కొత్త శ్రీనివాస్, జగన్నాథం. జోగిపేట పట్టణ అధ్యక్షులు సయ్యసాయి, నాయకులు నవీన్, సుమన్, సాయినాథ్, అజిత్, నరేష్, శివచందర్, నర్సింలు, రమణ, మహేందర్, ఆంజనేయులు ఉన్నారు.

బీజేపీ నేతల అరెస్టు

జహీరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేసేందుకు వెళ్తున్న ఆ పార్టీ నేతలను అరెస్టు చేసి చిరాగ్‌పల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో నాయకులు రాంచందర్ రాజనర్సింహా, జగన్నాథ్, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, విజేందర్‌రెడ్డి, ఆంజనేయులు, అశోక్, అనిల్, ప్రశాంత్, రాఘవేందర్‌నాయక్, బండి వెంకట్ ఉన్నారు.

సంగారెడ్డి పట్టణంలో..

కొండాపూర్(సంగారెడ్డి): ఎంపీ బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలో బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి విక్రమ్‌శంకర్, జిల్లా కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు అశ్వంత్, బీజేవైఎం అధ్యక్షులు పవన్ ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మన్నె రవీందర్ పాల్గొన్నారు.

కొండాపూర్‌లో...

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా కొండాపూర్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యమ్మ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య పాల్గొన్నారు.

ఖేడ్‌లో పట్టణంలో...

నారాయణఖేడ్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ నారాయణఖేడ్‌లో బుధవారం రాజీవ్‌చౌక్‌లో ఆ పార్టీ అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించిన నాయకులను ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. అనంతరం సంగప్పతో పాటు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రజినీకాంత్, కోకన్వీనర్ మారుతిరెడ్డి, సీనియర్ నాయకులు సాయిరాం, సంజీవ్‌పటేల్, సుధాకర్, రాజుగౌడ్, సుగుణాకర్, సతీష్, సాయేందర్, సంజీవ్‌యాదవ్, దశరత్, సాయి, సచిన్‌లను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బండి సంజయ్‌ను విడుదల చేయాలి

సదాశివపేట(సంగారెడ్డి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను విడుదల చేయాలని నియోజకవర్గ ఆ పార్టీ నాయకులు శివరాజ్‌పాటిల్, కోవూరి సంగమేశ్వర్‌లు డిమాండ్ చేశారు. సదాశివపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బండి సంజయ్‌కు పేపర్ లీకేజీ వ్యవహారం అంటగట్టి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. పేపర్ లీకేజీ నిందితులు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌తో కలిసిఉన్న ఫొటోలను విలేకర్లకు చూపించారు.

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



పటాన్‌చెరు టౌన్: జయంతిలో పాల్గొన్న నీలం మధు

పటాన్‌చెరు: సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ నేటితరానికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసినివాళులు అర్పించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య పాల్గొన్నారు.

ఝరాసంగం (జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచులు జగదీశ్వర్, పరమేశ్వర్‌పాటిల్, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

సదాశివపేటలో..

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేటలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, తహశీల్దార్ మనోహర్‌చక్రవర్తి, ఆర్‌ఐ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కోహీర్(జహీరాబాద్): చింతల్‌ఘాట్ చౌరస్తా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు నరోత్తం, జెడ్పీటీసీ రాందాస్, ఎంపీటీసీ మల్లన్నపాటిల్ పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీల ఆధ్వర్యంలో..

మునిపల్లి(అందోల్): బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఎంపీపీ శైలజ తమ సమావేశ మందిరంలో జెడ్పీటీసీ మీనాక్షి, సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అంజలిదేవి ఉన్నారు.

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పస్తాపూర్ పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఎంపీపీ చక్ర చాందీబాయిచౌహాన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటశివయ్య, కౌన్సిలర్ స్వప్నఅభిషేక్ షెట్కార్, సిబ్బంది పాల్గొన్నారు.

హత్నూర (సంగారెడ్డి): బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హత్నూర మండల కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని రామచంద్రాపురం, బిహెచ్‌ఈఎల్‌లో ఘనంగా నిర్వహించారు. బెల్ టౌన్‌షిప్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహనికి బెల్ ఈడీ టీఎస్ వరదరాజన్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బెల్ జీఎంలు శ్రీనివాస్‌రావు, మగేంద్రవర్మన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో....

రామచంద్రాపురం పట్టణంలోని వార్డు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): బీజేపీ ఆధ్వర్యంలో గంగ్వార్ చౌరస్తా వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గంగ్వార్ మల్లేష్ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): పట్టణంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలతో పాటు హనుమాన్ చౌరస్తాలో జగ్జీవన్‌రాం చిత్రపటాలకు నివాళులర్పించారు. తహసీల్దారు వెంకటేశంతో పాటు సిబ్బంది, 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, ఆందోల్ జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు పైతరగారి దుర్గేష్, కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగరత్నంగౌడ్, ఉలువల వెంకటేశం, సంతోష్, గోపాలకృష్ణ పాల్గొన్నారు. పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో డాకురు మాజీ సర్పంచ్ శంకరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు చాపల వెంకటేశం, దుర్గేష్, సాయిలు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం పరిధిలోని చిట్కుల్ గ్రామంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బీఆర్‌ఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారంలో బీఆర్‌ఎస్ యువజన నాయకులు ప్రవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా కానుకుంటలో వైస్‌ఎంపీపీ మంజుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం జయంతిని నిర్వహించారు.



కోహీర్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



రామచంద్రాపురం పట్టణంలో..



సదాశివపేట పట్టణంలో..

డివిజన్ అభివృద్ధికి కృషి



శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బండ్లగూడలో పర్యటించారు. బండ్లగూడలో శ్మశానవాటికలకు ఫెన్సింగ్ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

వైభవంగా గరుడోత్సవం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కోదండరామస్వామి గరుడోత్సవం బుధవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. కోదండరామస్వామి ఉత్సవాల్లో భాగంగా వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో నిత్య ఆరాధన, మహా పూర్ణాహుతితో పాటు ప్రత్యేక పూజలు చేశారు. గరుడోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, గ్రామస్తులు ఉన్నారు.

అవంచలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

నర్సాపూర్ రూరల్: మండలంలోని అవంచతో పాటు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హన్మంతాపూర్ గ్రామలో బుధవారం నర్సాపూర్ ఎల్లంకి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. రోడ్లు శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు.